నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
13 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## చంద్రబాబు మంత్రివర్గంలో

# జిల్లాకు రెండు మంత్రి పదవులు



### నాదెండ్ల, లోకేష్ కు చోటు
### జనసేన నుంచి నాదెండ్లకు పదవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, విదేశ ప్రముఖులు, చలనచిత్ర ప్రముఖులు, విశిష్ట అతిథులు గా మెగాస్టార్ చిరంజీవి, తమిళ స్టార్ రజనీకాంత్ హాజరయ్యా రు. జనసేన పార్టీ అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో గుంటూరు జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్, జనసేన పార్టీ పిఎసి చైర్మన్, తెనాలి ఎమ్మెల్యే? నాదెండ్ల మనోహర్ కు మంత్రివర్గంలో స్థానం దక్కింది. చంద్రబాబు మంత్రివర్గంలో 24 మందికి చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో అట్టహాసంగా ఈ వేడుక జరిగింది. వీరిద్దరితో పాటు మరో 23 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో తెదేపా నుంచి 20 మంది ఉండగా.. జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరు చొప్పున ఉన్నారు. సగానికిపైగా కొత్తవారికే అవకాశం దక్కింది. ముగ్గురు మహిళలకు చోటు కల్పించారు. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్య సామాజికవర్గం నుంచి ఒకరికి అవకాశం ఇచ్చారు. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు దక్కాయి. గుంటూరు జిల్లా నుంచి చంద్రబాబు క్యాబినెట్లో తెలుగుదేశం నుంచి నారా లోకేష్, జనసేన పార్టీ నుండి నాదెండ్ల మనోహర్ కు మంత్రివర్గంలో స్థానం దక్కింది.కొత్త మంత్రుల వివరాలివే..

**మంత్రివర్గంలోకి పవన్ కళ్యాణ్**

పేరు: కొణిదెల పవన్ కల్యాణ్ (జనసేన)
నియోజకవర్గం: పిఠాపురం (కాకినాడ జిల్లా)

మిగతా 3వ పేజీలో



# సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు.

**మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్‌కల్యాణ్**

ఏపీ మంత్రిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. పవన్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ప్రాంగణంలోని వారంతా లేచి చప్పట్లతో అభినందించారు. అనంతరం ప్రధాని మోదీ, గవర్నర్‌తో పాటు సీఎం చంద్రబాబుకు పవన్ ధన్యవాదాలు తెలిపారు.



# SSC, RRB, SI of POLICE, Bank Exams

# ARITHMETIC

## నిష్పత్తి-అనుపాతం

1. రోజుకు 8 గం॥ వంతున పనిచేస్తూ 24 మంది మనుష్యులు ఒక పనిని 15 రోజులలో చేయగలరు. రోజుకు 9 గం॥ల వంతున పని చేస్తూ 20 మంది ఆ పనిని ఎన్ని రోజుల్లో చేయగలరు?

Sol. సూత్రం: $= \frac{M_1 D_1 T_1}{W_1} = \frac{M_2 D_2 T_2}{W_2}$

$= 24 x 15 x 8 = 20 x D_2 x 9$

(ఈ సమస్యలో $W_1$, $W_2$ లతో అవసరంలేదు.)

$D_2 = \frac{24 \text{ x } 15 \text{ x } 8}{20 \text{ x } 9} =$ 16 రోజులు.

2. 35 మంది విద్యార్థులకు 24 రోజులకు అయిన భోజనవు ఖర్చు రూ.6300. ఇదే రేటున 25 మందికి ఎన్ని రోజులకు భోజనవు ఖర్చు రూ.3375 అవుతుంది.

Sol. సూత్రం: $= \frac{M_1 D_1 T_1}{W_1} = \frac{M_2 D_2 T_2}{W_2}$

(ఈ సమస్యలో $T_1$, $T_2$తో అవసరం లేదు. ఎందుకనగా సమస్యలో గంటలు ఇవ్వలేదు)

$= \frac{35 \text{ x } 24}{6300} \text{ x } \frac{25 \text{ x } D_2}{3375} \Rightarrow D_2 \frac{35 \text{x} 24 \text{ x } 3375}{6300 \text{ x } 25}$

= 18 రోజులు.

3. 8 మందికి 20 రోజులకు సరిపోవు బియ్యం ఖర్చు రూ.240. అయిన 12 మందికి 15 రోజులకు సరిపోవు బియ్యం ఖర్చు ఎంత?

Sol.

$= \frac{8 \text{x} 20}{240} = \frac{12 \text{x} 15}{W_2} \left[ Q \frac{M_1 D_1 T_1}{W_1} = \frac{M_2 D_2 T_2}{W_2} \right]$

$W = \frac{12 \text{ x } 15 \text{ x } 240}{8 \text{ x } 20} =$ రూ.270/-

4. 25, 30, $X$, 72లు అనులోమానుపాతంలో ఉన్న $X$ విలువ ఎంత?

Sol. అంత్యముల లబ్ధం = మధ్యముల లబ్ధం

$25 \text{ x } 72 = 30 \text{ x } X$

$X = \frac{25 \text{ x } 72}{30} = 60$

5. 16, 12, 4 అను సంఖ్యల చతుర్థ అనుపాతం ఎంత?

Sol. చతుర్థ అనుపాతం $X$ అనుకొన్న 16, 12, 4, x లు అనుపాతంలో ఉంటాయి.

$16 \text{ x } X = 12 \text{ x } 4$

$X = \frac{12 \text{ x } 4}{16} = 3$

6. 9 ధాన్యాల బస్తాల ఖరీదు రూ.450 అయితే 16 ధాన్యం బస్తాల ఖరీదు ఎంత?

Sol. 9 - రు. 450

16 - ?

16 ధాన్యం బస్తాల ఖరీదు = $\frac{16 \text{x} 450}{9}$ = రూ.800

7. ఒక మున్సిపల్ వార్డు మెంబరు ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులకు వచ్చిన ఓట్ల నిష్పత్తి 13:19, గెలుపొందిన అభ్యర్థికి, ఓడిన అభ్యర్థి కంటే 312 ఓట్లు ఎక్కువ వచ్చాయి. ఓడిన అభ్యర్థికి వచ్చిన ఓట్లు ఎన్ని?

Sol. 19 - 13 = 6 భాగాలకు - 312

13 భాగాలకు - ?

ఓడిన అభ్యర్థికి వచ్చిన ఓట్ల సంఖ్య

$= \frac{13 \text{ x } 312}{6} = 676$

38. ఒక ఇన్స్టిట్యూట్‌లో గ్రూప్-2కు సంబంధించిన పేపర్-1, పేపర్-2, పేపర్-3 లకు కోచింగ్ తీసు కుంటున్న విద్యార్థుల నిష్పత్తి 30 : 17: 35గా ఉంది. పేపర్-2 కోసం చేరిన విద్యార్థుల సంఖ్య 425 అయితే మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?

Sol. 30 + 17 + 35 = 82

17 భాగాలకు - 425

82 భాగాలకు - ?

మొత్తం విద్యార్థుల సంఖ్య = $\frac{82 \text{ x } 425}{17} = 2050$

9. ఒక భవనాన్ని 20 మంది కూలీలు 65 రోజుల్లో నిర్మించగలరు. ఆ భవనాన్ని 13 మంది కూలీలు ఎన్ని రోజుల్లో నిర్మించగలరు?

Sol. కూలీల సంఖ్య రోజుల సంఖ్య

20 ——— 65

13 ——— ? (ఎక్కువ రోజులు పడుతుంది)

సమాధానం = $\frac{\text{ఎక్కువ}}{\text{తక్కువ}} \text{ x } 65$

$= \frac{20}{13} \text{ x } 65 = 100$

13 మంది కూలీలు ఆ భవనాన్ని 100 రోజుల్లో నిర్మిస్తారు.

10. ఒక హాస్టల్ 42 మంది విద్యార్థులకు 150 రోజులకు సరిపోయే ఆహారపదార్థాలు ఉన్నాయి. ఆ హాస్టల్ నుంచి 12 మంది విద్యార్థులు వెళ్లిపోతే మిగిలినవారికి ఆ ఆహార పదార్థాలు ఎన్ని రోజులకు సరిపోతాయి?

Sol. విద్యార్థుల సంఖ్య రోజుల సంఖ్య

42 ———150

30 ——— ? (ఎక్కువ రోజులు వస్తుంది)

రోజుల సంఖ్య $= \frac{42}{32} \text{x } 150 = 210$

ఆ ఆహార పదార్థాలు మిగిలిన 30 మంది విద్యార్థులకు 210 రోజులకు సరిపోతాయి.

# నిష్పత్తి-అనుపాతం

11. 4,6 ల తృతీయ అనుపాతం ఎంత?

Sol. a :b = b : c ⇒ తృతీయ అనుపాతం (c) = $\frac{b}{a}$

$= a = 4, b = 6 \Rightarrow c = \frac{b}{a} = \frac{6}{4} = \frac{6 \text{x} 6}{4} = 9$

12. 3:2, 10:9, మరియు 4:5 ల యొక్క బహుళ నిష్పత్తి ఎంత?

Sol. బహుళ నిష్పత్తి $= \frac{3}{2} \text{x} \frac{10}{9} \text{x} \frac{4}{5} = 4.3$

13. $P = \frac{3}{5} Q, Q = \frac{2}{3} R$ అయిన P:Q:R = ?

$= \frac{P}{Q} = \frac{3}{5} \Rightarrow P : Q = 3.5$

$= \frac{Q}{R} = \frac{2}{3} \Rightarrow Q : R = 2.3$

P:Q:R = 6 : 10 : 15

### ప్రాక్టీస్ టెస్ట్

1 3 : 2 : 1 నిష్పత్తి యొక్క విలోమ నిష్పత్తి ......

1. 1 : 2: 3 2. 2 : 3 : 1
3. 3 : 1 : 2 4. 2 : 3 : 6

2. A: B = 3:2, B: C = 4 : 3, C:D = 5 : 4 ఐన A:D =

1. 5 : 2 2. 30 : 20
3. 15 : 12 4. ఏదీకాదు

3. 1,2 ల 3వ అనుపాతం .........

1. 2 2. 3
3. 4 4. 1

4. 12, 14, 181 నాలుగో అనుపాతం ........

1. 21 2. 20
3. 22 4. 28/3

5. 4,9 మధ్య అనుపాతం .........

1. $\sqrt{3}$ 2. $\sqrt{2 \text{x} 3}$
3. 6 4. ఏదీకాదు

6. 9 : 16 నిష్పత్తి నుంచి ఏ సంఖ్యను తీసివేస్తే 1 : 2 అవుతుంది?

1. 8 2. 14 3. 2 4. ఏదీకాదు

7. 100 కేజీల మిశ్రమంలో కాపర్, జింక్ మధ్య నిష్పత్తి 13 : 7 అయితే జింక్ బరువు .........

1. 20 కేజీలు 2. 35 కేజీలు
3. 55 కేజీలు 4. ఏదీకాదు

8. రూ.81ని A, B లు 2 : 7 నిష్పత్తిలో పంచుకుంటే A వాటా ..........

1. రూ.63 2. రూ.18
3. రూ.21 4. రూ.35

9. ఒక నిష్పత్తి విలువ 7:8, అందులో పూర్వ పదం విలువ 35 అయితే పరపదం విలువ ..........

1. 35 2. 45
3. 30 4. 40

10. A: B = 2 :3, B:C = 4:5 అయితే A:B:C = ...

1. 8 : 15 : 12 2. 3 : 4 : 11
3. 8 : 12 : 15 4. 12 : 8 : 15

11. P:Q = 2:1, Q:R = 4:5 R:S = 3:7 P:Q:R=?

1. 24 : 12 :15 : 35 2. 12 : 24 : 15 : 35
3. 6 :7 :13 :5 4. ఏదీకాదు

12. కింది నిష్పత్తుల్లో అన్నింటికంటే తక్కువ విలువ ఉన్నదేది?

1. 17 : 25 2. 21 : 29
3. 9 : 17 4. 7 : 15

13. 8 మంది కూలీలు ఒక గోడను 15 రోజుల్లో నిర్మించ గలరు. ఆ గోడను 3 రోజుల్లోనే నిర్మించాలంటే ఎంత మంది కూలీలు కావాలి?

1. 25 2. 35 3. 40 4. 18

14. 3,7,9,x లు అనుపాతంలో ఉంటే x విలువ ...

1. 21 2. 34
3. 42 4. 15

15. 2.25, 1.5కు నిష్పత్తి ఎంత?

1. 3:2 2. 2:3 3. 3:4 4. 4:3

16. 2 3/4 : 5 2/3 నిష్పత్తి ఎంత?

1. 68 : 33 2. 68 : 22
3. 33 : 68 4. 22 : 68

17. ఒక నిష్పత్తి 5 : 8 కి సమానం. దాని పూర్వపదం 40 అయితే పరపదం ఎంత?

1. 46 2. 64 3. 25 4. 32

18. రూ.520ని 3 : 2 నిష్పత్తిలో సురేష్, రఘులు పంచు కుంటే ఎవరికి ఎన్ని డబ్బులు వస్తాయి?

1. రూ.312, రూ.208 2. రూ.412, రూ.108
3. రూ.212, 308 4. రూ.312, రూ.108

19. ఒక తరగతిలో బాలురు, బాలికలు 7 :2 నిష్పత్తిలో ఉన్నారు. బాలుర సంఖ్య 28 అయితే బాలికల సంఖ్య ఎంత?

1. 6 2. 10 3. 12 4. 8

20. A : B = 5 : 7, B :C = 6 : 11 అయితే A:B:C ఎంత?

1. 55 : 77 : 66 2. 30 : 42 : 77
3. 35 : 49 : 42 4. ఏదీకాదు

21. A : B = 3 : 4, B :C = 8 : 9 అయితే A : C ఎంత?

1. 1:3 2. 3:2 3. 2:3 4. 1:2

22. రూ.910ని x, y, z లు 1/5 : 1/6 : 1/10 నిష్పత్తిలో పంచుకున్నారు. వారి వాటాలు ఎంత?

1. 390, 325, 195 2. 380, 335, 195
3. 190, 335, 420 4. ఏదీకాదు

23. A : B = 8 :15, B :C = 5 :8, C:D = 4 :5 అయితే A : D ఎంత?

1. 2 : 7 2. 4 : 15
3. 8 : 15 4. 15 : 4

24. ఒక పాఠశాలలో పరీక్షకు వెళ్లిన వారిలో ఉత్తీర్ణులైన వారు తప్పిన వారు 5 :2 నిష్పత్తిలో ఉన్నారు. తప్పిన వారి సంఖ్య 34 అయిన ఉత్తీర్ణులైన వారెందరు?

1. 85 2. 119 3. 58 4. ఏదీకాదు

25. రెండు సంఖ్యలు 3 :5 నిష్పత్తిలో ఉన్నాయి. వాటికి 10 కలిపితే వాటి నిష్పత్తి 5 :7 అయితే ఆ సంఖ్యలు ఏవి?

1. 3, 5 2. 12, 20
3. 15, 25 4. 18, 30

26. ఒక సంచిలో 50 పైసలు, 25 పైసలు, 10 పైసల నాణేలు 5:9:4 నిష్పత్తిలో ఉన్నాయి. ఆ సంచిలోని నాణేల మొత్తం విలువ 206 రూపాయలు. అయితే సంచీలో 50 పైసల నాణేలు ఎన్ని ఉన్నాయి?

1. 200 2. 160 3. 360 4. చెప్పలేం

27. 2A = 3B, 4B = 5C అయితే A :C విలువ ఎంత?

1. 4:3 2. 8:15 3. 15:84. 3:4

28. రెండు సంఖ్యలు 3:5 నిష్పత్తిలో ఉన్నాయి. ఆ రెండు సంఖ్యల నుంచి 9 తీసేస్తే వాటి నిష్పత్తి 12:23 అవుతుంది. వాటిలో చిన్న సంఖ్య ఏది?

1. 27 2. 33 3. 40 4. 55

29. 3 సంఖ్యల మొత్తం 98. మొదటి, రెండో సంఖ్యల మధ్య నిష్పత్తి 2 : 3, రెండు, మూడో సంఖ్యల మధ్య నిష్పత్తి 5 : 8 అయితే రెండో సంఖ్య ఎంత?

1. 20 2. 30 3. 48 4. 58

30. 3:4, 4:5ల బహుళ నిష్పత్తి ఎంత?

1. 3 : 5 2. 5 : 3
3. 4 : 5 4. 5 : 4

31. 5:8, 3:7ల బహుళ నిష్పత్తి 45 : x అయితే x విలువ ఎంత?

1. 178 2. 188
3. 168 4. చెప్పలేం

32. A:B = 5:7, B:C = 6:11 అయితే A:B:C = ...

1. 55:77:66 2. 30:42:77
3. 35:49:42 4. ఏదీకాదు

33. A:B = 2:3, B:C = 4:5, C:D = 6:7 అయితే A:B:C:D = ......

1. 16:22:30:35 2. 16:24:15:35
3. 16:24:30:35 4. 18:24:30:35

34. 5,8,15ల నాలుగో అనుపాతం ఎంత?

1. 18 2. 24 3. 19 4. 20

35. $(X^2 - Y^2)$, X-Y ల 3వ అనుపాతం ఎంత?

1. X+Y 2. X-Y
3. X+Y / X-Y 4. X-Y / X+Y

36. 234, 104ల మధ్య అనుపాతం ఎంత?

1. 12 2. 39 3. 54 4. ఏదీకాదు

37. 3:4 నిష్పత్తిలో పూర్వపదం 12 అయితే పరపదం..

1. 9 2. 16 3. 20 4. 24

38. 7,10,12,18 ల నుంచి ఏ సంఖ్యను తీసివేస్తే అవి అనుపాతంలో ఉంటాయి.

1. 1 2. 2 3. 3 4. 4

39. 7, 10, 19, 25 లకు ఏ సంఖ్యను కలిపితే అవి అనుపాతంలో ఉంటాయి?

1. 2 2. 3 3. 4 4. 5

40. శంకర్ వద్ద కొన్ని పావురాలు, మేకలు ఉన్నాయి. తల కాయల సంఖ్య 59. వాటి కాళ్ల సంఖ్య 190 అయితే అతడి వద్ద ఎన్ని మేకలు ఉన్నాయి?

1. 23 2. 36 3. 27 4. ఏదీకాదు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 1 | 4. 1 | 5. 3 | 6. 3 |
| 7. 2 | 8. 2 | 9. 4 | 10. 3 | 11. 1 | 12. 4 |
| 13. 3 | 14. 1 | 15. 1 | 16. 3 | 17. 2 | 18. 1 |
| 19. 4 | 20. 2 | 21. 3 | 22. 1 | 23. 2 | 24. 1 |
| 25. 3 | 26. 1 | 27. 3 | 28. 2 | 29. 2 | 30. 1 |
| 31. 3 | 32. 2 | 33. 3 | 34. 2 | 35. 4 | 36. 4 |
| 37. 2 | 38. 2 | 39. 4 | 40. 2 | | |





ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడిలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరుకుంటున్న ప్రజలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేయాలని నూతన ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు .ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఏమి అందించవద్దని రాష్ట్రంలోని ప్రజలకు ఉచితంగా చదువు మరియు వైద్యము అందించాలని, సీనియర్ సిటిజన్స్‌కి పెన్షన్ ఇవ్వాలని రాజధాని అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుకుంటున్నారు. అదేవిధంగా పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వద్దని, 50% డిస్కౌంట్ ఇవ్వాలని ,అన్నా క్యాంటీన్ల ద్వారా 20 రూపాయలకు ఉచిత భోజనాన్ని అందించాలని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలను ఆహ్వానించాలని ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అప్పులు తీర్చాలని, న్యాయం ఉచితంగా అందే విధంగా శ్రద్ధ తీసుకోవాలని అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను రిపేర్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రజలు కోరుకుంటున్నారు..

# చంద్రబాబు మంత్రివర్గంలో జిల్లాకు రెండు మంత్రి పదవులు

**(మొదటి పేజీ తరువాయి)**

వయసు: 56 ఏళ్లు

విద్యార్హత: ఇంటర్మీడియట్

రాజకీయ అనుభవం: సినీ నటుడిగా 1996లో తెరంగేట్రం చేసిన పవన్ కల్యాణ్ పవర్‌స్టార్ ఇమేజ్‌తో పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చారు. సోదరుడు మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ (సీఎంపీఎఫ్) ట్రస్ట్ ద్వారా సేవలందించారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనంతో బయటకు వచ్చి.. 2014లో జనసేన పార్టీని స్థాపించారు. అప్పటి ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండి.. భాజపా, తెదేపాకు మద్దతు పలికి కూటమి అధికారంలోకి రావడంలో కీలకంగా వ్యవహరించారు. 2019లో బీఎస్పీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో భీమవరం, గాజువాకలో పోటీ చేసి రెండుచోట్లా ఓటమి పాలైన వెనకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడి పోరాడారు. ఆ తర్వాత వైకాపా హయాంలో జరిగిన అరాచకాలు, జగన్ పరిపాలనా వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో ఎండగట్టిన పవన్.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఏకైక అజెండాతో కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో రాజమహేంద్రవరం జైలులో ఆయన్ను కలుసుకొని బయటకు వచ్చిన పవన్.. క్లిష్టపరిస్థితుల్లో తెదేపాతో పొత్తు పెట్టుకుంటున్నట్లు ప్రకటించి అండగా నిలిచారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో భాగంగా పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలన్నింటిలోనూ జనసేనకు రికార్డు విజయాన్ని అందించారు.

వ్యక్తిగత వివరాలు: సోదరులు – చిరంజీవి, నాగబాబు, భార్య – అన్నా లెజినోవా, పిల్లలు – అకీరా నందన్, ఆద్య, మార్క్ శంకర్ పవనోవిచ్, పొలెనా అంజనా పవనోవా.

**నారా లోకేష్‌కు స్థానం**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ మంగళగిరి అసెంబ్లీ నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించారు. దీంతో లోకేష్ మంత్రివర్గంలో స్థానం దక్కింది. వ్యక్తిగతం ఇలా ఉంది.

**పేరు: నారా లోకేశ్ (తెదేపా)**

నియోజకవర్గం: మంగళగిరి (గుంటూరు జిల్లా)

వయసు: 41 ఏళ్లు

విద్యార్హత: స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ

రాజకీయ అనుభవం: తండ్రి చంద్రబాబు అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన లోకేశ్ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికై.. చంద్రబాబు మంత్రివర్గంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. ఏపీలో ఐటీ కంపెనీల స్థాపనకు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2023 జనవరిలో యువగళం పాదయాత్ర చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 4వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలు విన్నారు. పార్టీ బలోపేతానికి పని చేశారు. తాజా ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి 91వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు.

వ్యక్తిగత వివరాలు: తండ్రి – నారా చంద్రబాబు నాయుడుబీ తల్లి – భువనేశ్వరి (హెరిటేజ్ సంస్థ ఎండీ)బీ భార్య – బ్రాహ్మణి (హెరిటేజ్ డైరెక్టర్)బీ కుమారుడు – దేవాన్ష్

జనసేన నుంచి నాదెండ్లకు చోటు

జనసేన పార్టీ నుంచి ఆ పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి భారీ మెజార్టీతో గెలుపొందారు. చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో ఆయనకు మంత్రిగా స్థానం దక్కింది. వ్యక్తిగత వివరాలు ఎలా ఉన్నాయి.

**పేరు: నాదెండ్ల మనోహర్ (జనసేన)**

నియోజకవర్గం: తెనాలి (గుంటూరు జిల్లా)

వయసు: 60 ఏళ్లు

విద్యార్హత: ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ

రాజకీయ అనుభవం:

2004లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి విజయం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్‌గా ఎన్నికై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మనోహర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జనసేనలో చేరారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి 50వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారు.

వ్యక్తిగత వివరాలు: తండ్రి– నాదెండ్ల భాస్కరరావు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం)బీ భార్య – మనోహరంబీ కుమారులు– మిథుల్, లలిత్

## గంజాయి అడ్డాగా కొలకలూరు జగనన్న కాలనీ

**పెరుగుతున్న విపరీతమైన దొంగతనాలు**

**గతంలో వృద్ధురాలిపై దాడి చేసి రూ.60వేలు చోరీ**

**తెనాలి, మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలోని కొలకలూరు గ్రామ జగనన్న కాలనీ మందుబాబులకు,గంజాయికి అడ్డాగా మారింది.వైకాపా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సుమారుగా 1000 ప్లాట్లతో ఈ కాలనీ ఏర్పడింది. అప్పటినుంచి ఇళ్ల నిర్మాణాలు చేసుకునేందుకు లబ్ధిదారులు ఇంటి సామాగ్రిని సమకూర్చుకున్నారు.అనూహ్యంగా ప్రభుత్వం మారడంతో నిర్మాణాలు ఆగిపోయాయి. అప్పటికే ఉన్నటువంటి సామాగ్రిని కొంతమంది దుండగులు బ్రిక్స్, ఇసుక, సిమెంట్ కట్టలు దొంగిలిస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇదిలావుండగా గత మూడు నెలల క్రితం ఆ కాలనీలో నివాసం ఉండే గద్దం దుర్గమ్మ అనే వృద్ధురాలిపై అదే కాలనీకి చెందిన ముగ్గురు యువకులు దాడి చేసి రూ.60 వేలు చోరీ చేశారు.నాటి నుంచి దొంగతనాలు పెరిగిపోతున్నాయని బాధితులు చెబుతున్నారు.అంతేకాకుండా 14 ఏళ్ల నుంచి 20 ఏళ్ల వయసు గల యువకులు ప్రతిరోజు సాయంత్రం విపరీతంగా గంజాయి సేవిస్తూ కాలనీలో ఉన్న ఆడపిల్లలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదనకు గురౌతున్నారు.ఇటీవల నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులు నాదెండ్ల మనోహర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు గంజాయిని అరికడతానన్నారని అదేవిధంగా దొంగతనాలకు పాల్పడుతూ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి వారిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేని, పోలీస్ ఉన్నతాధికారులను కాలనీ వాసులు కోరుతున్నారు.

## నూతన ప్రభుత్వానికి విద్యుత్ శాఖ శుభాకాంక్షలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఎన్నుకోబడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగడిగుంట విద్యుత్ భవన్ ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం రీజినల్ అధ్యక్షులు ఎన్ ఎస్ ఆర్ కె .ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందని ప్రజలందరూ కూడా అభివృద్ధికి ఓటు వేసి గెలిపించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం విద్యుత్ భవన్ సర్కిల్ యూనిట్ అధ్యక్షులు కొత్తపల్లి ఉమామహేశ్వరరావు , కార్యదర్శి రాయపాటి సీతారామయ్య మరియు విద్యుత్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన పురాణాలు - కథా సంపుటాలు పుస్తకావిష్కరణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు రచించిన మన పురాణాలు %–% కథా సంపుటాలు పుస్తకావిష్కరణ సభ బుధవారం జరిగింది. సభకు సాహితీవేత్త పెద్ది సాంబశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యం.ఎల్.ఏ. గళ్ళా మాధవి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అతిథులుగా ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్. మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మల్లాది కైలాసనాథ్, పావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలి కాపీని భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిర్వాహకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు ఇందిరాశేషు దంపతులను ఘనంగా సత్కరించారు.
















# చంద్రబాబు ప్రమాణస్వీకార దృశ్య మాలిక

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. తెదేపా అధినేత చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు హాజరయ్యారు.

**17 మంది కొత్త వారికి చోటు**

మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది

## కొలువుదీరిన చంద్రబాబు టీమ్.. 17 మంది కొత్త వారే

కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది.



















# చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని భారీ తెరపై వీక్షించిన వినుకొండ ప్రజలు

వినుకొండ, మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన శుభతరుణాన అభిమాన నాయకుల ప్రమాణ స్వీకార మహెూత్సవ ఘట్టాన్ని ప్రజలంతా వీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్‌ల వద్ద పండగల వాతావరణం నెలకొంది. నవ్యాంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రులుగా జనసేనాని పవన్ కల్యాణ్,నారాలోకేష్ ఇతరుల ప్రమాణస్వీకారాలను నేరుగా హాజరయ్యే అవకాశం లేకపోయినా స్థానికంగా భారీ తెరలపై చూసేందుకు పెద్దసంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు. ఈ మేరకు బుధవారం పల్నాడు జిల్లా వినుకొండలో తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలతో పాటు పట్టణ ప్రజలు చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరలపై





చూస్తూ మురిసిపోయారు. గుర్రం జాషువా కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌పై చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించారు. ఈ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం స్వీకారంచేసిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈరోజుతో అయిదేళ్ల నరకానికి తెరపడిందని,రాష్ట్రానికి నవశకం ప్రారంభమైందని,తమ జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని వారంతా సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్డీయే కూటమి విజయోత్సవ సంబరాలు



గురజాల, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డియే కూటమి భారీ విజయం సాధించిన సందర్భంగా గురజాల పట్టణంలో కూటమి నాయకులు బుధవారం సంబరాలు నిర్వహించారు. కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, వార్డ్ కౌన్సిలర్ నేలవల్లి బోల్లయ్య, బిజెపి నాయకులు లీలా కృష్ణ, జక్క కోటేశ్వరరావు, శరమల్ల చిన్నోడు, బొగ్గవరపు అక్కేశ్వరరావు, ఉప్పిడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యం

**-మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**

నూజెండ్ల, మేజర్‌న్యూస్



ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమనే ది మరోసారి ఎన్నికల్లో రుజువు అయిందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ దేశానికి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నెమరు వేసుకుంటూ అలాగే మూడోసారి ప్రమాణస్వీకారం చేసి భారతదేశాన్ని మరింత అభివృద్ధి బాటలో వేస్తారని భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మోడీ గారికి మంచి శక్తిని ప్రసాదించాలని దేవుడి ని కోరుకుంటూ మరో మారు నరేంద్ర మోడీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మోడీ పరిపాలన చూసి ప్రజలు మరొక్కసారి అధికారాన్ని కట్టబెట్టరని వికసిత్ భారత్ తో దేశం అభివృద్ధి చెందుతుందని దేశరక్షణ, ఆయుష్మాన్ భారత్, మేకింగ్ ఇండియా ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.

# చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్బంగా ఉచితంగా టీ పంపిణీ చేసిన అభిమాని షేక్ సద్దాం

వినుకొండ, మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన శుభతరుణాన అభిమాన నాయకుల ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని ఆనందంగా జరుపుకుంటూ పట్టణానికి చెందిన పల్నాడు రోడ్డు లోని సద్దాం టీ స్టాల్ యజమాని షేక్ సద్దాం వేకువ జాము నుండి తన టీ స్టాల్ వద్దకు వచ్చే తేనీరు ప్రియులకు టీ ని ఉచితంగా పంపిణీ చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రులుగా జనసేనాని పవన్ కల్యాణ్, నారాలోకేష్ మరియు మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని తన అభిమానాన్ని ప్రజలతో పంచుకునేందుకు బుధవారం ఫ్రీ టి ని అందజేసినట్లు సద్దాం తెలియజేశారు. ఈ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రానికి నవశకం ప్రారంభమైందని. తమ జీవితాల్లో కొత్త కాంతులు ప్రసరిస్తాయని వారంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వృద్ధాశ్రమం



వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ దస్తగిరి, యువ నాయకులు లింగయ్య యాదవ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరవింద్ బాబును కలిసిన రెడ్ క్రాస్ చైర్మన్



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట నుండి శాసనసభకు ఎన్నికైనటువంటి శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ని ,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ చేసినటువంటి, చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వాటి యొక్క పురోగతిని మరియు బ్లడ్ సెంటర్ యొక్క స్థితిని గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ కి , వారి యొక్క సహాయ సహకారాలను కోరగా ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి రెడ్ క్రాస్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, జిల్లా అంతటా రెడ్ క్రాస్ సేవలను విస్తరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ పి.వి. యం శరత్ బాబు , మేనేజింగ్ కమిటీ సభ్యులు కే.యం.యన్.వి.శ్రీనివాస గుప్తా బత్తుల మురళి , డాక్టర్ రెహమతుల్లా , జి.వి. ఎస్.రాము ,బ్లడ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ , లైఫ్ నెంబర్ మస్తాన్ వలి , రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా స్వీట్లు పంపిణీ



వినకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహెూత్సవం, వినుకొండ ఎమ్మెల్యేగా జీవి ఆంజనేయులు అఖండ మెజారిటీతో గెలిచిన సందర్భంగా పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్,టిడిపి నాయకులు గంధం కోటేశ్వరరావు బుధవారం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సవాలతో మిఠాయిలు పంచారు. వార్డ్ కౌన్సిలర్, గంధం కోటేశ్వరరావుకు వార్డుప్రజలు అభినందనలు తెలిపారు.

# గన్నమనేని ఆధ్వర్యంలో చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చెయ్యాలని, రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టాలని, సత్తెనపల్లి గడియార స్థంభం వద్ద వేంచేసియున్న రామాలయం, కోదండ రామా లయం రామలింగేశ్వర స్వామి లను టీడీపీ నాయకులు ఎన్నికల సమయంలో పూజలు చేసి వేడుకోవటం జరిగి ంది. నాయకుల విన్నపమును స్వామి వార్లు మన్నించిన సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏపి సిఎంగా చంద్ర బాబు నాయు డు ప్రమాణ స్వీకారం చేసిం సందర్భంగా దేవాలయాలలో పూజలు,అభిషేకాలు, గోత్రనామాలు చదివి వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ అతిధి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో ఉద్యోగకల్పన, రాజధాని నిర్మాణం,పోలవరం నిర్మాణంతో రాష్ట్రం సుభిక్షంగా ,



ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ,ఎంపిగా లావు కృష్ణ దేవరాయలును అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజక వర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటివరుసలో నిలుపుతారాని విశ్వాసం వ్యక్తంచే శారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రామ కోటేశ్వ రరావు, ప్రత్తిపాటి హరేకృష్ణ, దివెల శ్రీనివాసరావు, కర్నాటి నాగమల్లేశ్వరరావు, ధనికుల సాంబశివరావు, జక్కుల శ్రీనివాసరావు, కడియం మల్లేశ్వరావు, చింతల రాంబాబు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, దేసు శ్రీనివాసరావు, నల్లబోతు శ్రీనివాసరావు, మన్నవ వెంకటరామయ్య, ఆత్మకూరు చెంచయ్య, కరేటి శ్రీనివాసరావు, సుమన్ , మందడి శ్రీనివాసరావు, షరీఫ, స్టూడియో నారాయణ, గురు స్వామి. కల్లూరి నాగ బ్రహ్మాచారి. పి.యుగంధర్. పూజారులు అమర్ నాథ్. కల్లం విష్ణువర్ధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి గుడిలో మొక్కు తీర్చుకున్న వినాయకరావు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చంద్రబాబు సీఎం ప్రత్తిపాటి ఎమ్మెల్యేగా గెలవాలని కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన గ్రహాన్ని తరిమి కొట్టాలని మొక్కుని బుధవారం పట్టణంలోని గంగమ్మ తల్లి టెంపుల్ లో మొక్కు తీర్చుకున్న జంగా వినాయక రావు.పట్టణంలోని 38వ వార్డు గంగమ్మ గుడి దగ్గర మరియ రాజ్ దంపతులు మొక్కు తీర్చుకున్న టిడిపి నేతలు ఆంధ్రప్రదేశ్ కి పట్టిన దరిద్రం వదిలింది వదిలి పోవాలి మాలాంటి పేద ప్రజల జీవితాలతోచలగాట మాడుతూ మా రక్త మాంసాలు తినే మమ్మల్ని ఇబ్బందులు గురిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి నీ అధికారంలో నుంచి దింపాలి అనే ముక్కు తీర్చుకోవటం జరిగింది.ఐదు సంవత్సరాలు ప్రజల్ని ఎన్నో విధాలుగా ఇబ్బందులు గురిచేసి నరకం అనుభవించే విధంగా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అలాంటి రాక్షసుడిని తరిమి కొట్టి ఆంధ్రప్రదేశ్ కు పట్టిన గ్రహాన్ని వదిలించి అభివృద్ధికి మారుపేరైన ప్రత్తిపాటిని రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబుని అఖండ మెజార్టీతో గెలిపించిన రాష్ట్ర ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ గంగమ్మ తల్లి టెంపుల్ లో ముక్కు తీర్చుకొని మాట్లాడిన క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు .పవిత్రమైన అసెంబ్లీలో నారా




భువనేశ్వరిని ఏ విధంగా అవమానించారు ఆ ఎమ్మెల్యేలు అడ్రస్ లేకుండా పోయారు ఆ మంత్రులు కానరాకుండా పోయారు మహిళను అవమానించిన వారు బ్రతికి బట్ట కట్టినట్టు ఎక్కడా లేదు రాష్ట్రాన్ని సర్వసనాశనం చేసింది జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిన ఏకైక నాయకుడు చంద్రబాబు అంటూ గంగమ్మ గుడి టెంపుల్ దగ్గర ముక్కు తీర్చుకొని మాట్లాడుతున్న 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత అప్పులు చేసి తూతూ మంత్రంగా కుక్కకు బిస్కెట్లు విసిరేసినట్టు మాకు పథకాల అని మాయమాటలు చెప్పి మాకు అరవకోరో ఇచ్చి లక్షల కోట్లు దోచేశాడు ఈ జగన్మోహన్ రెడ్డి. ఇలాంటి దుర్మార్గున్ని గద్దింపచడానికి మా మహిళలు పెద్దపీట వేస్తూ పేటలో ప్రతిపాటిని రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించాం అంటూ మాట్లాడిన నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ జగన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అధికారంలోకి రావడానికి ఎన్నో మాయమాటలు చెప్పి దొంగ పాదయాత్ర చేసి అలివికాని హామీలు ప్రజలకి ఇచ్చి పాదయాత్ర పేరుతో ఎక్కడ ఏ వనరులు ఉన్నాయో కనిపెట్టి దోచేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి ఇలాంటి రాక్షసుల్ని అధికారంలో ఉంచడానికి వీల్లేదు రాష్ట్రాన్ని రామనకాష్టం చేసిన నరరూప రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కోసం నిత్యం కృషి చేసేది ప్రత్తిపాటి రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడుని ప్రజలు ఏకేగ్రంగా ఎన్నుకొని ప్రతిపక్షం లేకుండా జగన్ రెడ్డిని చేసి రాష్ట్రం నుంచి తరిమికొట్టబోతున్నారు ప్రజలు అంటూ మాట్లాడిన రాష్ట్ర మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి జరీనా సుల్తాన ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొని ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ పట్టిన గ్రహాన్ని వదిలించాం ఇక మంచి రోజులు వచ్చాయి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత బాగుంటుంది అంటూ మాట్లాడారు.

## పిన్నెల్లో పిడుగు పడి రైతు మృతి

మాచవరం, మేజర్‌న్యూస్



మండలంలోని పిన్నెల్లి గ్రామంలో పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిన్నెల్లి గ్రామానికి చెందిన సంక్రాంతి రామస్వామి 35 సంవత్సరాలు పొలంలో ట్రాక్టర్ ద్వారా పొలం పనులు చేస్తుండగా వర్షంతో పాటు మెరుపులు ఎక్కువగా కనిపించాయి. పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలో ఉరుములు మెరుపులతో అధిక వర్షం పడింది. అధిక వర్షంతో పాటు పిడుగు పడి వ్యక్తి మృతి చెందారు.

## చంద్రబాబుకి అభినందనలు తెలియజేసిన అజిత్ కుమార్, కె చిన్నబాబు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేటపట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించేందుకు అనేకమంది ప్రజలకు మూడుచోట్ల ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సింగ్ అజిత్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు చినబాబు కేకు కట్ చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. వీక్షించడానికి వచ్చిన 600 మంది మహిళలకు ప్రజలందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వం రావడం మాకు ఎంతో ఆనందదాయకమని మా కష్టాలు మా బాధలు అన్నీ కూడా ఈరోజుతో తొలగిపోయినాయని జై చంద్రబాబు జై ప్రతి పార్టీ ధ్వనుల తో హోలంతద్దరిలేలా ఆనందాన్ని తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పావులూరు మహేష్ చెల్లి క్రాంతి కుమార్ , దుర్గా నాయక్ కోటి తదితరులు పాల్గొన్నారు.



## మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి : డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, మేజర్‌న్యూస్

పాలకులెందరు మారినా మాచర్ల నియోజక వర్గం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలానికి చెందిన వారే 10 మంది ఎమ్మెల్యేలుగా పదవులు పొందారుకానీ ఆ మండలం కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వెల్దుర్తి మండలం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు కూత వేటు దూరంలో ఉన్నా తాగు, సాగునీరు కు ప్రజల దూరమయ్యారని, మండలంలో కావలసినంత ప్రభుత్వ భూములు ఉన్నా కనీసం ఒక్క పరిశ్రమనైన ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేలా ఆలోచించ లేకపోయారన్నారు. ఈ సారైనా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి మండలం తో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని, కక్షలు కార్పణ్యాలకు దూరంగా ఉండి అభివృద్ధికి పాటుపడాలని



ఆయన కోరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు షేక్ బాబు,వంగపాటి నాగరాజు,షేక్ షకీర్అలీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి వెళ్ళిన డిఆర్డిఏ వెలుగు సిబ్బంది

మాచవరం, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలానికి చెందిన డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి బుధవారం వెళ్లారు. నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రభుత్వం బస్సు ఏర్పాటు చేసిం ది. డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది మహిళలు 50 మంది తరలి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావడం వలన మహిళలు ఆర్థిక అభివృద్ధికి, ఎంతో ఉపయోగ ఉంటుందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## బ్రతికి ఉన్న వారి పేర్లతో వున్న ప్రభుత్వపథకాల పేర్లను మార్చండి

### జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ లో గత ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న లాంటి బ్రతికి వున్న వారి పేర్లతో వున్న పథకాల పేర్లను మార్చాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే అమరులైన మహనీయుల పేర్లను పెట్టాలని కోరారు. నూతన మంత్రివర్గ కూర్పు అన్ని ప్రాంతాల, కులాల, మతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మంచి టీం ను నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. వైకాపా పాలనలో ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని, అరాచక పాలన, అభివృద్ధి నిరోధక పాలన ను ఓటర్లు కసితో తిరస్కరించారన్నారు. గత ప్రభుత్వ అవినీతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, తద్వారా భవిష్యత్తులో రాజకీయ, అధికార అవినీతి లకు ఆస్కారం లేకుండా చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఓటర్లు సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలని, ప్రతీకార చర్యలు0డరాదని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగాలని కోరుకున్నారని వివరించారు. బూతులు మాట్లాడే నేతలను, అరాచక, అవినీతి శక్తులను ప్రజలు ఓడించారని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించి అన్ని అవసరమైన పథకాలను అమలు చేయాలన్నారు. యన్.డి.ఎ లో భాగస్వామిగా వుండటం వలన రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవడానికి కృషి జరగాలన్నారు. రాజధాని విషయంలో మూడు ముక్కల ఆటను ప్రజలు తిరస్కరించారని, అన్ని ప్రాంతాల సమ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విధ్వంసాలు, కక్ష సాధింపు చర్యలు0డవని, తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని, జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని గమనించి స్థానిక నేతలు ప్రతీ కార చర్యలకు, దాడులకు ఆస్కారం ఇవ్వరాదని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆరోపణలను ఖండించిన గుంటూరు నగర కమిషనర్

గుంటూరు, మేజర్‌న్యూస్

గుంటూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుండి భవన నిర్మాణ అనుమతులు జాప్యంపై నరెడ్కో, క్రెడాయ్ మరియు లైసెన్స్ ఇంజినీర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు మంగళవారం ప్రెస్ మీట్ ద్వారా చేసిన ఆరోపణలను నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటన ద్వారా స్పందించి సదరు ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ నుండి నూతన భవనాల నిర్మాణాలకు అనుమతులు పొందడానికి ఆన్ లైన్ లో ధృవీకరింపబడిన ఎల్టిపి ల ద్వారా డిపిఎంఎస్ పోర్టల్ ల్లో దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తదుపరి సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శులు (డబ్ల్యుపిఆర్ఎస్) సంబంధిత పట్టణ ప్రణాళిక అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, తదుపరి అనుమతుల కోసం పై అధికారులకు పంపడం జరుగుతుంది. జిఓ. నం.119 నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు వివిధ స్థాయిల్లో మంజూరు చేయబడునని, 2022 నుండి ఇప్పటి వరకు 4,403 మంది భవన నిర్మాణ ప్లాన్ కోసం దరఖాస్తు చేసుకోగా 3,534 మందికి అనుమతులు ఇచ్చామని, పోస్ట్ వెరిఫికేషన్ లో 143, షార్ట్ ఫాల్ లేదా ఎండార్స్మెంట్ జారీ చేయబడి, స్పందించని 726 అర్జీలు కలవని తెలిపారు. అలాగే నగరపాలక సంస్థలో 2022 నుండి 469 ఓసి కోసం దరఖాస్తు చేయగా, 386 ఓసిలను మంజూరు చేశామని, పోస్ట్ వెరిఫికేషన్ లో 20 అర్జీలు, షార్ట్ ఫాల్ లేదా ఎండార్స్మెంట్ లకు స్పందించనవి 64 పెండింగ్ లో ఉన్నాయన్నారు. కేవలం 500 గజాలు మించిన నిర్మాణాల అనుమతులు మాత్రమే కమిషనర్ ఆమోదం కోసం వస్తాయన్నారు. 2022 నుండి 500 గజాలకు మించి నిర్మాణ అనుమతుల కొరకు 317



భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిలో 221 కి అనుమతులు ఇచ్చామని, 23 వెరిఫికేషన్ లో ఉన్నాయని, 73 షార్ట్ ఫాల్ లో స్పందించక పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. 2022 నుండి 500 గజాలకు మించిన ఓసి అనుమతుల కొరకు 168 కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిలో 130 కి అనుమతులు ఇచ్చామని, 1 వెరిఫికేషన్ లో ఉందని, 37 షార్ట్ ఫాల్ లో స్పందించక పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. అలాగే నగరంలో లే అవుట్ అనుమతులకు 13 మంది దరఖాస్తు చేసుకోగా 9 ఆమోదించామని, 4 షార్ట్ ఫాల్ పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. భవన నిర్మాణ అనుమతులు తీసుకున్న3 ఏళ్లలోపే నిర్మాణాలు పూర్తి చేసి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) కి దరఖాస్తు చేసుకోవాలని, కాని క్షేత్ర స్థాయి పర్యటనల్లో షుమారు 12 ఏళ్ల క్రితం అనుమతి తీసుకున్నభవనాలకు కూడా ప్రస్తుతం ఓసిల కోసం దరఖాస్తు చేయడం గమనించామన్నారు. అలాగే ఓసిల జారీ నిమ్మిత్తం నిబంధనల పరిశీలన కొరకు వెళ్లినప్పుడు, ఓసి జారీకి ముందే కొన్ని ఫ్లాట్ ల్లో నిబంధనలకు విరుద్దంగా నివాసం ఉండుట గుర్తించామన్నారు. అదే విధంగా ఎల్టీపిలు నగరపాలక సంస్థకు, బిల్డర్ లకు అనుసంధానంగా వ్యవహరించాలని, దరఖాస్తు చేసే సమయంలోనే నిబంధనల ప్రకారంగా అన్ని డాక్యుమెంట్లు అప్ లోడ్ చేయాలన్నారు. కాని కొందరు ఎల్టీపిలు అసంపూర్తిగా అప్ లోడ్ చేయడం వలన, దస్తావేజుల్లో ఉన్న సర్వే నంబర్లకు, టౌన్ సర్వేయర్ నివేదికల్లో ఉన్న సర్వే నంబర్లకు, భూ స్థితి, కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు ఉండుట వలన ప్లాన్ అనుమతులు నిరాకరించడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ అనుమతులకు చెల్లించాల్సిన ఫీజులు, షార్ట్ ఫాల్ లో నిర్దేశించిన డాక్యుమెంట్స్ ను పొందు పరచడంలో జాప్యం వలన ఓసిలు ఆలస్యం అవుతున్నాయన్నారు. అదే విధంగా తణుకు ట్రాన్స్‌ఫరబుల్ డేవలప్మెంట్ రైట్స్ (టిడిఆర్) బాండ్ల వివాదంలో ఉన్నందున, వాటి వినియోగంతో నిర్మాణ అనుమతులు పొందిన నిర్మాణాలకు ఓసిల మంజూరు ప్రస్తుతానికి నిలిపివేయడం జరిగిందని తెలిపారు. అలాగే నగరపాలక సంస్థలో గతంలో షుమారు రూ.10 కోట్ల విలువగల నకిలీ టిడిఆర్ బాండ్లతో భవన నిర్మాణ అనుమతులు పొంది, జిఎంసి ఆదాయానికి గండి కొట్టిన అంశంపై సంబంధిత అధికారులపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకుంటుందని, ప్రతి నిర్మాణ అనుమతుల విషయంలో క్షుణ్ణంగా పరిశీలన చేయాల్సిన ఆవశ్యకత ఉన్నందున, అనుమతించిన భవన నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకు 10 శాతం కన్నా అతిక్రమించిన, సెట్ బ్యాక్స్, సెల్లార్ ల్లో, టెర్రస్ ల్లో అనధికార నిర్మాణాలు, రోడ్ వైడెనింగ్ పోర్షన్ లో పలు అంశాలలో అతిక్రమించి ఉండుట, ఓసి అనుమతుల పరిశీలనలో గుర్తించడం వలన ఓసిలు జారీ చేయడం నిరాకరించడం జరుగుతుందన్నారు. గతంలో 26 జూలై 2023, 12 డిశంబర్ 2023 తేదీల్లో నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో నేరుగా సమావేశాలు ఏర్పాటు చేసిన సందర్భంలో మా దృష్టికి తీసుకొచ్చిన పలు అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. సదరు సమావేశాల్లో అధికారుల అవినీతి పై మా దృష్టికి తీసుకురాలేదన్నారు. సమావేశాల్లోనే ఓసి అనుమతి పొందిన వెంటనే మార్ట్ గేజ్ రద్దు పత్రాన్ని కూడా జతపరిచి పంపాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. నగరపాలక సంస్థలో డెప్యుటేషన్ పై పని చేస్తున్నసర్వేయర్ లు గత కొంత కాలంగా మాతృ శాఖలకు బదిలీ చేసి ఉన్నందున, జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్లగా జిఎంసికి ఒక సర్వేయర్ ని కేటాయించడం జరిగిందన్నారు. సర్వేయర్ సహకారంతో ఖాళీ స్థలాల అనుమతులు పొందిన పిదపనే ఖాళీ స్థలాలకు విఎల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. ఓ ప్రముఖ దిన పత్రికలో పెద్ద పలకలూరు రోడ్ నిర్మాణం జిఎంసికి సంబంధం లేదని, సదరు రోడ్ ఆర్%డ%బి పరిధిలోనిదన్నారు. అయినప్పటికీ ప్రజల సౌకర్యార్ధం గ్రావెల్ లేయర్ వేయడం జరిగిందని, 3 రీచ్ ల్లో డ్రైన్ నిర్మాణ పనులను జిఎంసి చేపట్టిందని, రూ. 1.70 కోట్లతో ఒక రీచ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థలో నిబంధనల మేరకు మాత్రమే భవన నిర్మాణ ఓసి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, పత్రికా సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు ఆరోపించిన అంశాలను నేరుగా లిఖితపూర్వకంగా అధికారుల అవినీతి ఆధారాలను అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థలో నిబంధనలకు విరుద్ధంగా అమలు చేస్తున్న అంశాలు ఉన్న యెడల వాటిని తమ దృష్టికి తీసుకొస్తే, వాటిని పునః పరిశీలన చేస్తామని తెలిపారు.

## ఘనంగా సాదు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



గుంటూరు,మేజర్‌న్యూస్

సి జి ఎస్ టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి 48 వ జన్మదినోత్సవ వేడుకలు కన్నవారితోట లోని సి జి ఎస్ టి ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనర్ కు ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందచేసి, శుభాకాంక్షలు తెలిపారు. కమీషనర్ చేత కేక్ కట్ చేయించి, శాలువాల తో సత్కరించారు. తొలుత కమీషనర్ కు వేద పండితుల ఆశీర్వచనం లభించింది. కార్యక్రమంలో అదనపు కమీషనర్ రామకృష్ణరాజు యాదవ్, జాయింట్ కమిషనర్లు బి.లక్ష్మినారాయణ, ధృవ్, అసిస్టెంట్ కమీషనర్లు రవికుమార్, నాగరాజు సూపరింటెండెంట్ లు గాదె శ్రీనివాస రెడ్డి, యుగంధర్, మూర్తి, ఈశ్వర్ , కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు నాయుడు పేరిట పలు అరుదైన రికార్డులు

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాల్గో సారి బుధవారం ప్రమాణ స్వీకారం చేసారని, ఇది చరిత్రలో చెరపలేనిదని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు 4సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్లో తొలిసారి ముఖ్యమంత్రిగా.. ఆ తర్వాత ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 2 సార్లు ముఖ్యమంత్రిగా, 2004–2014 వరకు 10 యేళ్ల సుదీర్ఘ కాలం ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా.. ఎక్కువ రోజులు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు పేరిట రికార్డు నమోదు చేసారు. బహుశా ఈ రికార్డును ఏ రాజకీయ నాయకుడు అధిగమించలేరన్నారు.

## దార్శనికుని పాలనలో ఆంధ్రప్రదేశ్ పరుగులు: గళ్ళా మాధవి

గుంటూరు, మేజర్ న్యూస్

ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు రికార్డును ఎవ్వరు చెరపలేరని,ఇటువంటి దార్శనికుని పాలనలో నవ్యంధ్రప్రదేశ్ పరుగులు పెట్టబోతుందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో భారీ ఎల్.ఈ.డి లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి,ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం పార్టీ నేతలు,ప్రజలకు గళ్ళా మాధవి భారీ భోజన కార్యక్రమంను ఏర్పాటు చేసారు. ఈ భోజన కార్యక్రమంకు ఎత్తున వివిధ జిల్లాల నుండి వచ్చిన పార్టీ నేతలు, ప్రజలు తరవచ్చారు.



## ఏపీకి రూ.50 వేల కోట్ల ప్రాజెక్టు!

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కానున్న వేళ.. ఏపీ సూపర్ గుడ్ న్యూస్ అందుతోంది. భారీ రిఫైనరీ ప్రాజెక్టును ప్రారంభించాలని బీపీసీఎల్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 50 వేల కోట్ల వ్యయంతో రిఫైనరీ ఏర్పాటు కోసం భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఈ రిఫైనరీ ఏర్పాటు కోసం బీపీసీఎల్ మూడు రాష్ట్రాలను పరిశీలిస్తుండగా.. అందులో ఏపీ ఉండటం ఆంధ్రావాసులకు కిక్ ఇస్తోంది. ఆ భారీ ప్రాజెక్టు ఏపీకి రావాలని వార్త తెలిసిన నెటిజనం పోస్టులు పెడుతున్నారు.ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు యోచిస్తున్నట్లు సమాచారం. ఏడాదికి 12 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న రిఫైనరీ నెలకొల్పాలని బీపీసీఎల్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం 50 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఈ రిఫైనరీ నెలకొల్పేందుకు మూడు రాష్ట్రాలను బీపీసీఎల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో ఒకచోట ఈ రిఫైనరీని ప్రారంభించాలని బీపీసీఎల్ ఆలోచిస్తున్నట్లు తెలిసింది. పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి భారతదేశానికి మరిన్ని రిఫైనరీలు అవసరం ఉంది. అందులో భాగంగా బీపీసీఎల్ తూర్పు తీరంలో లేదా పశ్చిమ తీరంలో మరొక రిఫైనరీని ప్లాన్ చేస్తోంది. చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయి" అని ఒక అధికారి చెప్పినట్లు ఎకనమిక్స్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. కొత్త రిఫైనరీ కోసం ఏపీ, యూపీ, గుజరాత్ రాష్ట్రాలను పరిశీలిస్తున్నట్లు సమచారం.మరోవైపు బీపీసీఎల్ ఛైర్మన్ కృష్ణ కుమార్ సైతం ఇటీవల ఇదే విషయంపై మాట్లాడారు. 2029 నాటికి బీపీసీఎల్ తన సామర్థ్యాన్ని 45 మిలియన్ మెట్రిక్ టన్నులకు




పెంచుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బీపీసీఎల్‌కు ముంబై, కొచి, మధ్యప్రదేశ్‌లోని బినాలో రిఫైనరీలు ఉన్నాయి. కొత్త రిఫైనరీ ఏర్పాటు కోసం తూర్పు తీర ప్రాంతం, పశ్చిమ తీరప్రాంతాలను బీపీసీఎల్ పరిశీలిస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసే ఆలోచనలు సైతం చేస్తున్నట్లు సమాచారం.మరోవైపు ఎకనమిక్స్ టైమ్స్ ప్రచురించిన ఈ కథనం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వార్తను షేర్ చేస్తున్న టీడీపీ కూటమి శ్రేణులు.. ఏపీకి స్వర్ణయుగం మొదలుకాబోతోందంటూ పోస్టులు పెడుతున్నారు. 50 వేలకోట్ల పెట్టుబడి ఒకేసారి వస్తే.. స్థానికులకు భారీగా ఉద్యోగాలు లభిస్తాయని.. వేల మందికి పరోక్షంగా లబ్ది కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ భారీ ప్రాజెక్టును ఏ మేరకు ఏపీకి తీసుకువస్తారనేది చూడాలి మరి.

# మంత్రుల అభీష్టాలు, సమర్థత మేరకు రేపటిలోగా శాఖలు కేటాయింపు: చంద్రబాబు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జగన్ నాశనం చేసిన వ్యవస్థలను బాగు చేయాలని, రాష్ట్ర పునర్నిర్మాణంలో మంత్రులదే కీలక బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులతో చంద్రబాబు సమావేశమయ్యారు. "ఓఎస్డీలు, పీఏలు, పీఎస్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వైకాపా ప్రభుత్వంలో మంత్రుల వద్ద పనిచేసిన వారిని చేర్చుకోవద్దు. శాఖలవారీగా శ్వేతపత్రాలు సిద్ధం చేసి ప్రజలముందు ఉంచుదాం" అంటూ పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తాను సీఎంగా ఉన్నప్పటి పరిస్థితి, ఇప్పటి పరిస్థితిపై విశ్లేషించారు. మంత్రుల అభీష్టాలు, వారి సమర్థత మేరకు రేపటిలోగా శాఖలు కేటాయిస్తానని స్పష్టం చేశారు. ఇచ్చిన శాఖకు పూర్తి స్థాయి న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రులదేనన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మేలు చేయాలని సూచించారు.

# నేడు బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబు

## మెగా డీఎస్సీపై తొలి సంతకం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు గురువారం సాయంత్రం 4.41 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో అధికారులు ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం, పింఛను రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం, స్కిల్ సైన్సెస్‌పై నాలుగో సంతకం, అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై ఐదో సంతకం చేయనున్నారు. దీనికి సంబంధించిన దస్త్రాలను అధికారులు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబు.. మెగా డీఎస్సీపై తొలి సంతకం

**మంత్రులతో చంద్రబాబు సమావేశం..**

ప్రమాణ స్వీకారం తర్వాత ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మంత్రి వర్గంలో చోటు కల్పించినందుకు ఈ సందర్భంగా మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం తిరుమల వెళ్లారు. శ్రీవారి దర్శనం అనంతరం గురువారం అమరావతి చేరుకుంటారు.

## ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్



నరసరావుపేట మేజర్‌న్యూస్: మూడో ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం ఉత్సవాన్ని నరసరావుపేట నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్స్ ద్వారా స్థానిక నరసరావుపేట లోని భువనచంద్ర టౌన్ హాల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కేష్ బి లాడ్కర్ మరియు జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

## యువతరానికి పెద్దపీటగా మంత్రివర్గం:జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్:-అన్నివర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ, యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్రమంత్రివర్గ కూర్పు అద్భుతంగా కుదిరిందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.కూటమి మంత్రివర్గంలో ఏకంగా 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడాన్ని సాహసోపేతమైన నిర్ణయంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనంగా అభివర్ణించారాయన. నవ్యాంధ్ర ప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు, క్యాబినెట్ మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా బుధవారం జీవీ ఈమేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అన్నిప్రాంతాలు,అన్ని జిల్లాలు, అన్నివర్గాలకు ప్రాధాన్యం లభించేలా మంత్రుల ఎంపికలో చంద్రబాబు జాగ్రత్తలు తీసుకున్నారని కితాబిచ్చారు. ముగ్గురు మహిళలకు కూడా చోటు కల్పిస్తూ, సీనియర్ల, యువత, విద్యావంతులు, అనుభవజ్ఞుల మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారన్నారు. తొలిసారి గెలిచన వాళ్లలో 10మందిని మంత్రులుగా ఎంచుకోవడం ద్వారా కూడా కొత్తతరానికి మెరుగైన ప్రాతినిధ్యం కల్పించినట్లైందన్నారు. మంత్రివర్గ స్వరూపాన్ని చూస్తే నలుగురు కాపులు,నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశం ఇచ్చారని,అదే సమయంలో 8మంది బీసీలు,ఎస్సీలు ఇద్దరు,ఎస్టీ, ముస్లిం మైనారిటీ,వైశ్యుల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వడం ద్వారా అందరి ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చేలా చూశారన్నారు.సంక్లిష్ట సమయంలో రాష్ట్ర పునర్నిర్మాణ సవాళ్ల ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంచుకున్న ఈ జట్టు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలిపిన తెలిపిన కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట మేజర్‌న్యూస్: సామాజిక సమతూల్యత, యువతరానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్డీయే కూటమి అధినేత నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం చేయ డం ఆనందం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రాష్ట్ర ప్రగతి జట్టు సిద్ధమైంది. అవినీతి రహితమైన పరిపాలన ఆదర్శనీయంగా నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెట్టించా లని కోరుకుంటూ జిల్లా ప్రజలందరి తరపున మంత్రి వర్గానికిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## పదవ తరగతి ఫలితాల్లో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి



వినుకొండ మేజర్ న్యూస్:- చింతలచెరువు సత్య నారాయణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ రఘు మాస్టారు ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ నగర్ లోని గీతమ్స్ హై స్కూల్లో 2023-2024 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించిన పి ఇష్రాత్ ఫాతిమా కు ప్రోత్సాహక నగదు బహుమతితో పాటు దుస్సాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులను, పాఠశాల డైరెక్టర్ సిహెచ్ నారాయణరావును దుస్సాలువా, పూల మాల, మెమొంటోతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,ధూళిపాళ్ల నాగేశ్వరరావు,జి వి మాధవరావు, ఎంవి శర్మ పాల్గొన్నారు.

